క్లుప్తంగా

సీపీఆర్‌తో ప్రమాదాన్ని తప్పించొచ్చు



సీపీఆర్ విధానాన్ని చూపుతున్న విజయ్

మోటకొండూర్ : సీపీఆర్‌తో గుండెపోటు నుంచి ప్రాణాలు రక్షించొచ్చని డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు సీపీఆర్ చేసే విధానాన్ని వివరించి ప్రాక్టికల్‌గా ఎలా చేయాలో చూపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, ఆరోగ్య సిబ్బంది ప్రవీణ్‌కుమార్, కృష్ణారెడ్డి, దేవావర, కార్యదర్శులు నందాల సాయి, భూమండ్ల స్వాతి, శ్రీనివాస్, సోఫియా, కోటేష్‌గౌడ్, శశికాంత్ ఉన్నారు.

భవన నిర్మాణానికి రూ.15లక్షలు మంజూరు



నిధుల మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ

సంస్థాన్ నారాయణపురం : మండలంలో స్వర్ణకార సంఘం భవన నిర్మాణానికి రూ.15లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ మధుసూదనాచారి మంగళవారం హైదారాబాద్‌లో స్వర్ణకార సంఘం నాయకులకు నిధులకు సంబంధించిన మంజూరు పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో సంఘం మండల అధ్యక్షుడు దాసోజు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర్లు, బీష్మాచారి, యాదగిరిచారి, వెంకన్న, భాస్కరాచారి, జ్ఞానేశ్వర్, విజయ్‌కుమార్, వెంకటాచారి, శ్రీనివాస్, నాగభూషణం, యాదగిరిచారి ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శృతి

వలిగొండ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామసుందర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన శక్తి కారణ్ అభియాన్ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింగరావు, మొగులయ్య, వేముల నరేందర్, పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, శ్రీనివాస్, సీఎన్ రెడ్డి, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, కృష్ణ, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చౌటుప్పల్ : మునుగోడు ఉపఎన్నికల సమయంలో బీజేపీలో చేరిన మండల పరిధిలోని ఖైతాపురం గ్రామానికి చెందిన పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో ముద్దం మహిపాల్, చింటూ, కొలుకులపల్లి ప్రవీణ్, పి.రాఖేష్, దినేష్, తగరం చింటు ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, నాగరాజు, నాయకులు భార్గవ్, శ్రీనివాస్, రవి, కృష్ణ, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్న కేంద్రం



సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ మున్సిపల్ పట్టణ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకొన్నారు. పట్టణ కార్యదర్శిగా మిర్యాల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా పానమోని కృష్ణ, సభ్యులుగా పుడుత శ్రీరాములు, ముసునూరి రాములు, చింతకుంట్ల బుచ్చిరెడ్డి, ఎలగందుల రాజయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గోడళ్ల నాగభూషణం, సాయిరెడ్డి, సోమయ్య, యాదయ్య, నర్సింహ పాల్గొన్నారు.

పాల్వాయి స్రవంతి జన్మదినం

చౌటుప్పల్ : పట్టణంలో ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చెర్కు లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ స్మారక భవనంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రామచంద్రం, భీమయ్య, రాజయ్య, సత్యం, యాదగిరి ఉన్నారు.

సేంద్రియ సాగు..లాభాలు బాగు!

- రసాయన ఎరువు, పురుగు మందులతో పెట్టుబడి రెట్టింపు
- సేంద్రియ సాగుతో ఖర్చులు ఆదా
- అవగాహన కల్పిస్తే మేలు



పాముకుంటలో సేద్యం చేస్తున్న టమాట, వంకాయ



పాముకుంటలో సాగుచేస్తున్న క్యాబేజీ



నెమిలలో సాగుచేస్తున్న కాకర, తోటకూర

రాజాపేట : వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం అధికమవుతుంది. దీంతో పంటసాగులో పెట్టుబడి అధికమై రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. అదేవిధంగా రసాయన ఎరువుల వినియోగంతో భూమి నిస్సారం అవుతోంది. ఏటేటా దిగుబడులు కూడా తగ్గిపోతున్నాయి. అంతేకాదు.. పంట ఉత్పత్తుల్లో క్రిమినాశిని అవశేషాలు వెలుగు చూస్తున్నాయి. ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు పలువురు రైతులు. అందుకు ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహం అందిస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధిస్తూ ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్నారు మండలంలోని పాముకుంట, నెమిల, బూర్గుపల్లి, సోమారం గ్రామాల రైతులు. నిత్యం కలుషిత ఆహారం తిని అనేక వ్యాధులు సంక్రమిస్తున్న క్రమంలో ప్రజలకు సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పంటలతో మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనుకుంటున్నారు రైతులు. ఇందు కోసం సేంద్రియ వ్యవసాయం ఎంచుకుని కూరగాయాలు సాగుచేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. మండలంలోని నెమిల గ్రామానికి చెందిన గుర్రాల సందీప్ బీటెక్ పూర్తిచేసి తనకున్న 6 ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయంతో చిక్కుడు, టమాటా, మునగ, క్యాప్సికం, వంకాయతో పాటు కంది, వరి సేద్యం చేస్తున్నాడు. అదేవిధంగా పాముకుంట గ్రామానికి చెందిన బీరెల్లి విద్యాసాగర్ తనకున్న 9ఎకరాల్లో క్యాబేజీ, క్యాలీఫ్లవర్, వంకాయ, సోర, చిక్కుడు, టమాటా, కీర, పల్లి, బటానీతో పాటు వరి సాగుచేస్తున్నాడు. బూరుగుపల్లిలో వెంకటశ్రీధర్ 12ఎకరాల్లో మామిడి, అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్నాడు. సేంద్రియ వ్యవసాయంతో తాము పండించిన పంటలను కుటుంబ సభ్యులు వాడుకోవడమే కాకుండా బంధువులకు, పరిసర ప్రాంతాల్లోని మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

సేంద్రియ సాగు ఇలా..

సేంద్రియ సాగుతో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులను పండించడాని కోసం రైతులు జీవామృతంతో పాటు, ఘన జీవామృతం, వర్మీకంపోస్టులో మాగిన పేడను కలిపి దుక్కిలో వేసి కలియదున్నుకుంటున్నారు. పూత, కాత దశకు చేరుకున్నాక క్రిమికీటకాలు పంటను ఆశించకుండా ఉండేందుకోసం నీమ్ ఆయిల్ స్ప్రే చేసుకోవడం, ప్రతీ మడిలో వివిధ రంగుల గమ్ ప్యాడ్లు ఎరగా వాడుతున్నారు. దీంతో పంటలకు పెట్టుబడి తక్కువతో మంచి దిగుబడి వస్తుందని, ఆరోగ్యానికి మేలు చేసే ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు.

కూరగాయలు, ఆకుకూరలు సాగుచేస్తున్నా



సేంద్రియ పద్ధతులతో కూరగాయలు, ఆకుకూరలు, పప్పుదినుసులు, వరి సాగుచేస్తున్నాను. సాగుచేసిన పంటలు కుటుంబ సభ్యులమే కాకుండా బంధువులు, స్నేహితులు వాడుకోవడమే కాకుండా మార్కెట్‌కు తరలిస్తూ విక్రయిస్తున్నాను. సేంద్రియ పద్ధతులతో సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక పోత్సహాకాలను అందించాలి. సరైన మార్కెట్ సౌకర్యం కల్పించాలి.

– గుర్రాల సందీప్, రైతు, నెమిల గ్రామం

సేంద్రియ పంటలకు డిమాండ్



సేంద్రియ పద్ధతులతో పండించిన కూరగాయలకు, ఆకుకూరలకు, పప్పుధాన్యాలు, పండ్లకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. సేంద్రియంతో ఆకుకూరలు, కూరగాయలు పండించేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపాలి. ప్రస్తుత పరిస్థితుల్లో సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పంటలే ఆరోగ్యానికి మేలు.

– మాధవి, వ్యవసాయ అధికారిణి, రాజాపేట

మంత్రి హరీశ్‌రావుకు పలువురి వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : పట్టణంలో 100పడకల ఆస్పత్రి శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు మంగళవారం పలువురు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. లక్కారంలోని సర్వే నంబర్ 50లో ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల స్థలంలో కోర్టు భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని స్థానిక న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తాడూరి పరమేష్, జెల్ల రమేష్, మహిపాల్‌రెడ్డి, జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, ముత్యాల సత్తిరెడ్డి, ఊడుగు శ్రీనివాస్, తడక మోహన్, వెంకటయ్య, నర్సింహ, శ్రీశైలం, నాగరాజు, ఖయ్యూం, కిరణ్, జంగయ్య తదితరులు ఉన్నారు. ఎస్సీ ఎస్టీ కమీషన్ పాలకవర్గాన్ని నియమించాలని, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఉండి బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్న వ్యక్తులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతూ ఎమ్మార్పీఎస్‌-టీఎస్ నాయకులు చిలుకమర్రి గణేష్, సుక్క సుదర్శన్, బొగ్గుల సాలయ్యలు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని దామెర గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పీహెచ్‌సీ భవన నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ టీఆర్‌ఎస్వీ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి ముటుకుల్లోజు రాఘవ వినతిపత్రం అందజేశారు. రెండో విడత గొర్రెల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టాలని కోరుతూ గొర్రెలు, మేకల పెంపకందారులు వినతిపత్రం అందజేశారు.

పర్రె కాల్వ మరమ్మతు పనులు ప్రారంభం



కాల్వ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత

గుండాల : మండలంలోని వంగాల గ్రామంలో గల పర్రె కాల్వ మరమ్మతులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తన స్వంత నిధులతో మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో వాన నీటితో మాత్రమే పారే కాల్వ నేడు కంపచెట్లతో మూసుకపోవడంతో పునఃరుద్ధరించేందుకు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జామచెట్లబావి, అంబాల గ్రామాల నుంచి వ్యవసాయ భూములకు సాగు నీటి కాల్వతో నీరు అందించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం గ్రామానికి వచ్చినప్పుడు రైతుల కోరిక మేరకు ఇరిగేషన్ అధికారులతో సర్వే చేపట్టి పనులు చేస్తున్నట్లు తెలిపారు. వాననీటి కాల్వలతో పొలాలకు నీరును మళ్లించి పంటలు పండించుకునేందుకు కాల్వ ఉపయోగపడుతుందన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గంగాపురం గ్రామంలో ఇటీవల మరణించిన దయ్యాల రామతార కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్ పాల అబ్బులు, ఉపసర్పంచ్ నర్సిరెడ్డి, ప్రజా ప్రతినిధులు దార సైదులు, జె.భిక్షమయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, మాజీ ప్రజాప్రతినిధులు గడ్డమీది పాండరి, సంగి వేణుగోపాల్, యాట రాజు, అట్ల రంజిత్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పథకం.. పేదింటి మహిళలకు వరం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



వలిగొండలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ : కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా మంజూరైన 48మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని కుటుంబాలు లేవన్నారు. వలిగొండ పట్టణ అభివృద్ధికి రూ.5కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.12కోట్ల 50లక్షలు మంజూరు చేయించామని, పనులు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల్‌నర్సింహ, సర్పంచ్ బొల్ల లలితాశ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోదకొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, పీఏసీఎస్ చైర్మన్ చిట్టెడి వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కునపురి కవిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ గణేష్‌నాయక్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భువనగిరి : పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వెంకట్‌రెడ్డి మంగళవారం తెలిపారు.

కల్యాణలక్ష్మి పథకం పేదలకు వరం

ఆత్మకూరు(ఎం) : కల్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరమని సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కూరెల్లలో దొంతబోయిన మంజుల, బాషబోయిన లలిత, ఎల్లంకి ఇందిర, నార్కట్‌పల్లి అండాలుకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు వినోద్, జనరంజన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



యాత్రలో పాల్గొన్న అయిలయ్య, నాయకులు

యాదగిరిగుట్ట : పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా రెండో రోజైన మంగళవారం గుట్ట పట్టణంలోని పలు కాలనీల్లో పాతయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ ఇంటిని తట్టిన సమస్యలే ఉన్నాయని, రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కుంటు పడిందన్నారు. అన్ని రకాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాదాద్రి కొండపైన స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. కొండపైన, కొండ కింద దుకాణాలను పునరుద్ధరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

స్టాక్ రికార్డుల తనిఖీ

మోటకొండూర్ : మండల కేంద్రంలోని సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత మంగళవారం స్టాక్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మకం జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో దుకాణ యజమానులు నరేందర్‌గుప్త, మధు, మహేందర్ ఉన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

యాదగిరిగుట్ట రూరల్ : మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న నర్సింగరావును వెంటనే బదిలీ చేయాలని మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన మక్కల దుర్గయ్య అనే వ్యక్తి మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

కార్పొరేట్‌కు కొమ్ముకాస్తున్న కేంద్రం

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం దాసరి పాండు సమక్షంలో పలువురు సీపీఎంలో చేరారు. సమావేశంలో కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, ఎల్లయ్య, పున్నమ్మ, ఉప్పలయ్య, బాల్‌నర్సింహ, భాస్కర్, నవీన్, స్వరూప పాల్గొన్నారు.

బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట : దివ్యాంగులకు టీఎస్‌ఆర్టీసీ అందిస్తున్న రాయితీ బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని వెల్లంకిలో ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్‌పాస్ మేళాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, మాజీసర్పంచ్ కూరెళ్ల నర్సింహాచారి, వార్డుసభ్యులు కె.రాజలింగం, ఎ.నాగేష్, సింగిల్‌విండో డైరెక్టర్ పాశం రాంరెడ్డి, ఆర్టీసీ ప్రతినిధులు వెంకటేశం, కృష్ణారెడ్డి ఎన్‌పీఆర్డీ నాయకులు జంగయ్య, పరమేష్ ఉన్నారు.

బాబురావుకు ఘన సన్మానం

ఆలేరురూరల్ : భువనగిరి సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా ఎన్నికైన గొట్టిపాముల బాబారావు, భువనగిరి సబ్ కోర్టు అడిషనల్ పీపీగా ఎన్నికైన గుడ్ల స్వామికి ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డప్పు వీరస్వామి, జనరల్ సెక్రటరీ గొట్టిపాముల సాయికృష్ణ, సీనియర్ న్యాయవాదులు రవీందర్, హన్మంతు, కిరణ్‌కుమార్, పోషెట్టి, రవికుమార్ పాల్గొన్నారు.

అంబులెన్స్ నిర్వహణకు విరాళం

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గల అంబులెన్స్ నిర్వహణకు మండలంలోని మర్యాల ఎంపీటీసీ కుర్మిండ్ల అనితా ఈశ్వర్‌గౌడ్ మంగళవారం రూ.25వేలు ఎంపీడీఓ సరితకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్‌రెడ్డి, నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, చంద్రమౌళి, వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

పీహెచ్‌సీకి కుర్చీలు, ఫ్యాన్ బహూకరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి 10 కుర్చీలను, ఒక ఫ్యాన్‌ను 11వ వార్డు కౌన్సిలర్ కవిత మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాములమ్మ, సైదమ్మ, ఆశకార్యకర్తలు కరుణ, పుష్ప, జ్యోతి, శాంత, నవనీత, పద్మ, సిబ్బంది తదితరులున్నారు.

స్వచ్ఛందంగా ఇళ్లను తొలగించుకోవాలి

మోత్కూరు : పట్టణంలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా విస్తరణలో భాగంగా నివాసగృహాలు, దుకాణాలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ సూచించారు. మంగళవారం ఇంటింటికి తిరుగుతూ స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తొలగించి వాటి ఖర్చులను వసూలు చేస్తామని అన్నారు. కమిషనర్ వెంట టీపీఎస్ శశికుమార్, శ్రవణ్‌కుమార్, సిబ్బంది తదితరులున్నారు.

ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



యాదగిరిగుట్ట : యాదగిరిపల్లి మసీదులో ప్రార్థనలు చేస్తున్న విప్ సునీత, ముస్లింలు



వలిగొండలో ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



తుర్కపల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న డీసీసీబీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రంజాన్ పండుగ ముస్లింల కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి మసీదులో ముస్లింలకు మంగళవారం రాత్రి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాపట్ల నరహరి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మసీదులో ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అన్ని మతాల పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. హిందూ, ముస్లింలు అందరూ కలిసి ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పాలన సాగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, అరుణ, శ్రీనివాస్‌గౌడ్, నరహరి, రైతు బంధు సమితి డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, నాయకులు హేమేందర్‌గౌడ్, కృష్ణగౌడ్, భరత్‌గౌడ్, రాజేష్, లింగం, స్వాతి, ముస్లింలు హాతీఫ్, దావూద్, అస్గర్, జానీ, జమాల్ తదితరులున్నారు.

తుర్కపల్లి : మండలంలోని బీఆర్ఎస్ నాయకుడు గటు తేజస్వినిఖిల్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్‌చైర్మన్ బికూనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీలు పలుగుల నవీన్, కరుణాకర్, రాంమోహన్‌శర్మ, మహేందర్‌నాయక్, శ్రీనివాస్, ఉపసర్పంచ్ సీరాజు, యాకుబ్, భాస్కర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా ఆనంతరెడ్డి, వైస్ఎంపీపీ బాతరాజు ఉమా బాల్‌నర్సింహ, ఆరూర్ పీఏసీఎస్ చైర్మన్ చిట్టెడి వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కునపురి కవిత, సర్పంచ్ బొల్ల లలితాశ్రీనివాస్, ఎంపీటీసీలు యశోదకొమురయ్య, భాగ్యమ్మరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ గణేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

బీబీనగర్ : భువనగిరి పట్టణంలోని ఇస్లాంపుర ఉస్మానియా మసీద్‌లో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అఫ్జల్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా మంగళవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అమరేందర్, మైనార్టీ నాయకులు ఇక్బాల్, రహీం, ఇంతియాజ్, ఇస్తియాక్ ఉన్నారు.

దుస్తుల పంపిణీ

రంజాన్ పండుగను పురస్కరించుకోని మండలంలోని భట్టుగూడెంలో ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలచందర్, సర్పంచ్ మాధవిపురుషోత్తమరెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకోని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల త్రివేణి, తహసీల్దార్ దశరథ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ముస్లిం పెద్దలు జహంగీర్, మతీన్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మోత్కూరు : ముస్లింల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ రచ్చ కల్పన, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు కళ్యాణ్‌చక్రవర్తి, పురుగుల వెంకన్న, వనం స్వామి, కూరెళ్ల కుమారస్వామి, ముస్లింలు గుంషావళి, మున్నీర్ పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ఆలేరురూరల్ : పట్టణంలో నాలుగు సంవత్సరాలుగా నిలిచిన రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. అండర్‌పాస్ నిర్మాణ సాధనకై మంగళవారం 19వ రోజు చేరిన రిలే నిరహార దీక్షకు ఆయన సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో సగం పనులు పూర్తి చేయగా, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులు రాకపోవడంతో పనులు అసంపూర్తిగానే నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ అధ్యక్షుడు బందెల సుభాష్, పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, అంసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, తునికి దశరథ, తోట మల్లయ్య, మహేష్, కటకం రాజు, సిద్దులు, శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, నందం, ఆంజనేయులు, ఆనంద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు



యాదగిరిగుట్ట రూరల్ : దీక్ష చేస్తున్న లప్పానాయక్‌తండా వాసులు

యాదగిరిగుట్ట రూరల్ : బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపుకు గురవుతున్న మండలంలోని లప్పానాయక్‌తండా గ్రామానికి పరిహారం వెంటనే చెల్లించాలని ఆ తండావాసులు చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం 32వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రాజెక్టులో ఇళ్లు వాకిలితో పాటుగా సర్వస్వం కోల్పోతున్నామని, నష్ట పరిహారంగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి దాతర్‌పల్లి గ్రామంలో ఇళ్ల స్థలాలు కేటాయించి పునరావాసం కల్పిస్తామని అధికారులు చెప్పి.. జాప్యం చేస్తున్నారని తెలిపారు. వెంటనే తమకు పరిహారం అందజేసి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మండలం ఏర్పాటు చేయాలని..

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ పొట్టిమర్రి వద్ద నిర్వహిస్తున్న గ్రామస్తుల రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది. మంగళవారం 252వ రోజు గ్రామస్తులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, చల్లూరు చిన్నపోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, సామల భాస్కర్, కటుకం నాగేష్, ప్రశాంత్, కలకుంట్ల కొమురయ్య, బాలయ్య, కిరణ్, నరహరి, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

ఘనంగా భూదానోద్యమ ఆవిర్భావ దినోత్సవం



రాంచంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వెదిరె కుటుంబ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : భూదానోద్యమ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య వినోబాభావే, వెదిరె రాంచంద్రారెడ్డి విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వెదిరె కుటుంబ సభ్యులు వినయ్‌చంద్రారెడ్డి, డాక్టర్ ప్రబోధ్‌చంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, మోటె రజితరాజు, నాయకులు దానయ్య, చంద్రంయాదవ్, మల్లేశ్, రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు. అలాగే సర్వోదయ మండలి ఆధ్వర్యంలో అధ్యక్షుడు వడ్డేపల్లి యాదగిరి, సయ్యద్ సాధిక్, పానమోని కృష్ణ, భారత భూషణ్, కాశీనాథ్, కృష్ణానందం పాల్గొన్నారు.

చేనేత బీమా చెక్కు అందజేత

చౌటుప్పల్ : మండలంలోని చిన్నకొండూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలు గడ్డం అర్చన ఇటీవల మృతిచెందింది. దీంతో చేనేత బీమా పథకం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ, సత్తిబాబు, సోమయ్య ఉన్నారు.